నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 1 జూలై 2023 | SATURDAY, JULY 1, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



# పెట్టుబడి సంబురం



## నాలుగో రోజు 2,80,104 మంది కర్షకులకు రైతుబంధు

8

- రూ.203.16 కోట్ల సాయం అందజేత
- రైతుల ఖాతాల్లో నగదు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

తెలంగాణ రైతుబంధు
పంట పెట్టుబడి మద్దతు పథకం

**వానకాలం రైతుబంధు డబ్బులు** వరుసగా నాలుగో రోజు రైతుల ఖాతాల్లో జమ య్యాయి. జిల్లాలో శుక్రవారం నాలుగు ఎకరాల్లోపు ఉన్న 2,80,104 మంది రైతులకు రూ.203,16,86,527 కోట్లు అందాయి. గత సీజన్లతో పోలిస్తే ఏటా ఈ మొత్తం పెరుగుతున్నది. రైతుబంధు డబ్బులు అందడంతో ఎరువులు, విత్తనాల కోసం ఇతరులపై ఆధారపడే బాధ తప్పిందని రైతులు అంటున్నారు. - సిద్దిపేట, జూన్ 30



గౌరవెల్లి రిజర్వాయర్‌తో
1.20 లక్షల ఎకరాలకు సాగునీరు

3,5

# గౌరవెల్లి.. కల్పవల్లి

- సస్యశ్యామలం కానున్న మెట్టప్రాంతం
- ట్రయల్ రన్ సక్సెస్‌తో అన్నదాతల సంతోషం
- రిజర్వాయరులోకి చేరుతున్న గోదావరి జలాలు
- దశాబ్దాల కల సాకారం
- మురిసిపోతున్న హుస్నాబాద్ ప్రజలు
- త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం

**సాగు, తాగునీటికి అల్లాడుతున్న** ప్రజల కష్టాలను తీర్చేందుకు గోదారమ్మ ఉప్పొంగి వచ్చింది. మెట్టప్రాంత భూములను తడిపేందుకు పరుగులు తీస్తూ సముద్రమట్టానికి దాదాపు 420మీటర్ల ఎత్తులో నిర్మించిన గౌరవెల్లి రిజర్వాయరులోకి వచ్చి చేరింది. హుస్నాబాద్ మెట్ట ప్రాంత ప్రజల వరప్రదాయిని గౌరవెల్లి రిజర్వాయరు పూర్తయి ట్రయల్ రన్ విజయవంతమైంది. దశాబ్దాల కల సాకారం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల ఎదురుచూపులకు ఫలితం దక్కిందని సంబుర పడుతున్నారు. గోదావరి నీళ్లు తొలి ఏకాదశి పండుగ రోజున గురు వారం ఈ గడ్డను ముద్దాడాయి. దీంతో రైతుల్లో ఆనందం మిన్నంటింది.

**కాలం కలిసి వస్తేనే పంట..** లేకపోతే వలస వెళ్లే దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్న మెట్ట ప్రాంతం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల వెతలు ఇక తీరనున్నాయి. గోదావరి జలాలు రావడంతో తమప్రాంతం సస్యశ్యామలం కానున్నదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి రిజర్వాయరును ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. - సిద్దిపేట, జూన్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



గౌరవెల్లి రిజర్వాయరు




ములుగు: భూనిర్వాసితులకు ఇండ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

# నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది

- అండగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం
- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- ములుగులో కొండపోచమ్మ భూనిర్వాసితులకు ఇండ్ల పట్టాలు అందజేత

7



సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న అధికారులు

# నేడు గ్రూప్-4

జిల్లా వ్యాప్తంగా 80 పరీక్షా కేంద్రాలు

- పరీక్ష రాయనున్న 25,980 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- బందోబస్తు ఏర్పాటు చేయాలి
- పొరపాట్లు జరగకుండా చూడాలి
- కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్
- అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం
- ఉదయం 9.45 గంటలకు పరీక్ష సెంటర్ల గేట్లు మూసివేయాలి

నిపుణ IV

## సర్కారు బడులకు ట్యాబ్‌లు

నిపుణ IV

- జిల్లాలో 630 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు లబ్ధి
- పాఠశాలల సమగ్ర సమాచారం ట్యాబ్‌లోనే నిక్షిప్తం
- ఇప్పటికే పంపిణీ ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు



నంగునూరు: జేపీతండా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణకు ట్యాబ్‌ను అందజేస్తున్న కోఆర్డినేటర్ రజిత